క్లుప్తంగా

వన్యప్రాణుల ఆవశ్యకతపై అవగాహన



నర్సాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రుద్రవరం: మండల పరిధిలోని నర్సాపురం సేయింట్ థామస్ మార్తోమ పాఠశాలలో శనివారం అటవీ అధికారులు వన్యప్రాణి వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్ఓలు శ్రీనివాసరెడ్డి, రాణెమ్మ విద్యార్థులకు వన్యప్రాణులు, వాటి అవశ్యకత, వాటి ప్రాముఖ్యత, అడవుల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు టి.రామ కృష్ణ, సురేంద్ర, నరసింహ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

నంద్యాల(న్యూటౌన్): పట్టణంలోని పీఎస్సీ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ తెలిపారు. ఇమాటిక్స్ కంపెనీ ప్రతినిధి దేవరకొండ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 70 మంది విద్యార్థులు పాల్గొని మొదటి రౌండ్ రాత పరీక్షకు పూర్తి చేసుకున్నారన్నారు. రెండో రౌండ్ ఇంటర్వ్యూలు సోమవారం నిర్వహిస్తామని తెలిపారు. జాబ్ మేళాలో జేకేసీ కో ఆర్డినేటర్ పార్వతి, మహబూబ్‌బాషా, గురువయ్య పాల్గొన్నారు.

ముత్రాసిలకు కులధ్రువీకరణ పత్రాల మంజూరు



కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న దృశ్యం

గోస్పాడు: ముత్రాసి కుటుంబీకులకు కుల ధ్రువీకరణ పత్రాలను శనివారం రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి అందజేశారు. మండలంలోని దీబగుంట్లలో ఎంతో కాలంగా నివాసం ఉంటున్న ముత్రాసి కుటుంబీకులకు కుల ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో రెవెన్యూ అధికారులు వాటిపై విచారణ చేపట్టి.. తహసీల్దార్ విజయశేఖర్ ఆధ్వర్యంలో బీసీ–డీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను 20 కుటుంబాల వారికి అందజేశారు.

సబ్సిడీ విత్తనాల పంపిణీ

గోస్పాడు: సబ్సిడీ శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి అన్నారు. మండలంలోని దీబగుంట్ల గ్రామంలో రైతులకు శుక్రవారం సబ్సిడీ శనగ విత్తనాలను పంపిణీ చేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

బొమ్మలసత్రం: అనారోగ్యం కారణంగా నాగార్జున (40) మహానంది మండలం నందిపల్లె వద్ద శనివారం రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్ తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలి నాగార్జున కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మనస్థాపానికి గురై శనివారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల సర్వజన ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడి సోదరుడు మల్లికార్జున ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

నంద్యాల(సెంట్రల్): జిల్లా కేంద్రంలోని పలు ఎరువులు పురుగు మందుల దుకాణాల్లో శనివారం వ్యవసాయ శాఖాధికారులు తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ రాజశేఖర్, నంద్యాల ఏఓ ప్రసాదరావు బృందం సంతోష్ రెడ్డి ఏజన్సీస్, న్యూ వసువాహిని ఏజన్సీస్‌లో నిల్వలను పరిశీలించారు. న్యూ వసు వాహిని ఏజన్సీస్‌లో రూ.48 వేల విలువ చేసే ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. ఏడీఏ మాట్లాడుతూ...దుకాణాల యజమానులు అనుమతులున్న ఉత్పత్తుల్ని మాత్రమే విక్రయించాలని సూచించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం

నంద్యాల(వ్యవసాయం): పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నంద్యాల ప్రాంతీయ కార్యాలయ రీజనల్ మేనేజర్ నవీన్‌కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెన్ 3.0లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్లు వంశీకృష్ణ, మోహనరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రూ.20 స్టాంప్‌ను రద్దు చేయాలి

నంద్యాల(వ్యవసాయం): ఇటీవల ఏపీ బార్ కౌన్సిల్ న్యాయవాదుల సంక్షేమం కోసం విడుదల చేసిన రూ.20 స్టాంప్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శనివారం నంద్యాల బార్ అసోసియేషన్ నాయకులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గోళ్ల జయకృష్ణ, ప్రతాపరెడ్డి, సత్యనారాయణ, గోపాలకృష్ణారెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

అందరికీ సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

- కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం
- గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు
- ఇప్పటివరకు జిల్లాలో 60,345 మందికి వైద్య పరీక్షలు

గోస్పాడు: సమాజంలో అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి అన్నారు. అందుకే వైద్యరంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మండలంలోని దీబగుంట్లలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పౌష్టికాహార పోషకాల విలువలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించడంతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్‌ను ఏర్పాటు చేశారు. శిబిరం ద్వారా వైద్యులు గోవర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రశాంత్ కుమార్, మాధవి ప్రసన్న, మనోహర్ ఆధ్వర్యంలో 541మందికి వైద్య పరీక్షలు చేసి 51మందిని రెఫరల్ చేశారు. 187మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి, ఏఓ చంద్రశేఖర్, ఉప మండలాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

60,345 మందికి వైద్య పరీక్షలు

శిరివెళ్ల: జిల్లాలో 60,345 మందికి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా వైద్య సేవలను అందించామని నోడల్ అధికారి జగదీశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక 3వ సచివాలయంలో జరిగిన సరక్ష శిబిరంను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతు జిల్లాలో 6 విడతల శిబిరాలు జరిగాయన్నారు. కంటి, దంత, స్త్రీ, పిల్లల, బీపీ షుగర్ వ్యాధుల వారిని పరీక్షించడం జరిగిందన్నారు. వారికి ఉచితంగా మందులను అందజేశామని చెప్పారు. ఇప్పటి వరకు వెయ్యి మందిని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అపరేషన్లకు రెఫర్ చేశారన్నారు. స్థానిక శిబిరంలో 526 మందికి వైద్య పరీక్షలు చేశారు. 26 మందిని ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయకుమార్, భవ్య, ఈఓ ఆర్డీ నాగేంద్ర, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, వక్ఫబోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు బీ. అబ్దుల్ సలాం, సర్పంచు సాలమ్మ, ఉప సర్పంచు ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

ఉయ్యాలవాడ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆర్.జంబులదిన్నె సచివాలయ ఆవరణలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఆమె పరిశీలించారు. శిబిరంలో వైద్యులు 528 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 22 మందికి కంటి అద్దాలు అందజేశారు. 11 మందికి మెరుగైన చికిత్సల కోసం నంద్యాల, కర్నూలు, ఇతర ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలలకు రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రసాద్, ఉమ, ఎంపీటీసీ సభ్యులు బాలిరెడ్డి, ఈఓపీఆర్‌డి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

రుద్రవరం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు వెంకటరమణ సూచించారు. మండల పరిధిలోని పెద్దకంబలూరులో శనివారం ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, తహసీల్దారు రవీంద్రప్రసాదు, రుద్రవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాదు, పంచాయతీ కార్యదర్శులు షాహినూర్, కళావతి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 568 మందికి ఓపీ, 85 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జనరల్ సర్జన్ తేజారెడ్డి, ఫిజీషియన్ వివేకానందరెడ్డి, వైద్యులు గాయత్రి, సింగిల్ విండో చైర్మెన్ ఎర్రం నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కింద నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో అంగన్‌వాడీ సిబ్బంది వివిధ రకాల పోషక విలువలున్న ఆహర పదార్థాలతో ఏర్పాటు చేస్తున్న స్టాల్ ప్రత్యేక ఆకర్శణగా నిలిచింది.



మాట్లాడుతున్న రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీనాగిరెడ్డి

400 మందికి వైద్య సేవలు

చాగలమర్రి: జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం మండలంలో 5వ రోజు శనివారం పెద్ద వంగలి గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక ప్రభుత్వ వైద్యులు డా.అంజలి, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఎపీపీ వీరభద్రుడు, జెసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్.బాబులాల్, మండల వైఎస్సార్సీపి అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, సర్పంచ్ బంగారు షరీఫ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో ఎంఎస్ సర్జన్ గైనాకాలజి నిపుణులు డా.షబ్నం, చిన్నపిల్లల వైద్య నిపుణులు రెడ్డి.కిషోర్, స్థానిక ప్రభుత్వ వైద్యులు ఫిజీషియన్ శివమోహన్, కంటి వైద్య సహాయకులు టంగుటూరి సౌజన్య, ఓపిలో సుమారు 420 మందికి వైద్య సేవలు అందించారు. 20 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పౌష్టికాహార పదార్థాల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కె.లక్ష్మీరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రామగురివిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు షబ్బీర్, తహసీల్దార్ సుభద్రమ్మ, ఈఓపీఆర్‌డి సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.

- సురక్షతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య రక్ష



పోలూరులో వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డ్వామా పీడీ రామచంద్రారెడ్డి

నంద్యాల(అర్బన్): జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికి ఆరోగ్య రక్ష చేకూరుతుందని టాస్క్‌ఫోర్స్ నంద్యాల నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ రామచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని పోలూరు గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని పేదలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ ఉద్యోగులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను మార్కెట్‌యార్డు మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీలతో కలిసి పరిశీలించారు. శిబిరంలో 806మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్త్రీ వ్యాధి నిపుణురాలు ఉదయసంధ్య, ఈఓఆర్‌డీ మహిధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ప్రతాప్, పీఎస్ లక్ష్మన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, ఆరోగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పోలూరులో ఇన్‌ఫ్లాంటో మీటర్ ద్వారా చిన్నారి ఎత్తు, బరువులను చూస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



ఆర్.జంబులదిన్నెలో వృద్ధుడికి కళ్ల జోడు పెడుతున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ



పెద్దకంబలూరు వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ స్టాల్



పెద్దవంగలిలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



శిరివెళ్లలో మందులు అందజేస్తున్న డాక్టర్లు

చేసిన మేలు ప్రతి కుటుంబానికి వివరించాలి

- సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల పాత్ర కీలకం
- ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ : గడిచిన నాలుగున్నరేళ్ల పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఏవిధమైన మేలు చేశారో ప్రతి కుటుంబానికి వివరించడంలో గృహసారథులు, కన్వీనర్ల పాత్ర కీలకమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆళ్లగడ్డ మండలం, పట్టణ పరిధిలోని గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అర్హతే ప్రమాణికంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రతి గృహసారథి తన పరిధిలోని కుటుంబాలకు ఈ ప్రభుత్వంలో ఏ విధమైన మేలు జరిగింది.. ఏఏ పథకాల ద్వారా లబ్ధి పొందారు.. తదితరాలను వివరించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కొట్టి నాగేశ్వర్‌రావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగం వెంకటేశ్వర్‌రెడ్డి, భద్రి సుధాకర్‌రెడ్డి, నాయబ్‌రసూల్, శివశంకర్‌రెడ్డి తదితరులున్నారు



రుద్రవరం సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

రుద్రవరంలో..

రుద్రవరం: స్థానిక కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో శనివారం ఆయన మండల,గ్రామ సచివాలయ కన్వీనర్లు, పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచు లు, నాయకులు, గృహ సారథులు తదితరులతో జగనే ఎందుకు కావాలి అన్న అంశంపై ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పుట్టాలమ్మ క్షేత్ర చైర్మెన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మెన్ గంధం రాఘవరెడ్డి, నంద్యాల విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహారెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకుడు గంగిశెట్టి తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : స్థానిక రైతు భరోసా కేంద్రం ఆవరణలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి అధ్యక్షతన సచివాల య కన్వీనర్లు, గృహ సారథుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సలహా మండలి చైర్మన్ పోచా రాధాక్రిష్ణారెడ్డి, మండల పార్టీ బూత్ కన్వీనర్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి, నాయకులు కప్పరం శ్రీనివాసరెడ్డి, దేశం సోమశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

దొర్నిపాడు: స్థానిక సహకార సంఘం గోడౌన్‌లో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ శకుంతలారెడ్డి, యాదవకార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బత్తులనాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ భూమా చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మన్‌కు సన్మానం



సుబ్రమణ్యంను సన్మానిస్తున్న దృశ్యం

నంద్యాల(అర్బన్): గాజులపల్లె విద్యుత్ సంస్థలో లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న సుబ్రహ్మణ్యంను శనివారం సాయంత్రం సంస్థ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. నంద్యాల డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రమణారెడ్డి శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 2 నుంచి 5వ తేదీ వరకు వరంగల్‌లో జరిగి రాష్ట్ర స్థాయి విద్యుత్ సంస్థ ఉద్యోగుల బాల్‌బ్యాట్మింటన్ పోటీల్లో సుబ్రహ్మణ్యం ఉత్తమ ప్రతిభ కనబరచి ఆంధ్రప్రదేశ్ జట్టు రన్నర్‌గా నిలవడానికి కారకులయ్యారన్నారు.

విరివిగా రుణాలు ఇవ్వండి

నంద్యాల: ఆర్ఓఎఫ్ఆర్ కింద భూములు ఇచ్చిన రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి బ్యాంకర్లు, జిల్లా అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాబార్డ్ డీడీఎం సుబ్బారెడ్డి, యూబీఐ రీజినల్ హెచ్‌పీ నరసింహారావు, స్టేట్ బ్యాంక్ రీజినల్ హెడ్‌పీ శ్రీనివాసులు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ హెడ్‌పీఎస్ నవీన్ కుమార్, ఎల్‌డీయం రవీంద్ర కుమార్ ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత పంటల కౌలు రైతులకు కూడా లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే పీఎంజీఎస్‌వై, జగనన్న తోడు, స్వయం సహాయక బృందాల మహిళలకు, జగనన్న కాలనీల్లో గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులకు, టిడ్కో గృహ లబ్ధిదారులకు విరివిగా రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు.

జగనన్న కాలనీని పరిశీలన

పట్టణంలోని పొగాకు కంపెనీ సమీపంలో కర్నూలు రహదారిలో ఉన్న జగనన్న కాలనీ, పట్టణంలోని బొగ్గులైన్ ప్రాంత వాసులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి, ఆర్‌డీఓ శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులతో శనివారం పరిశీలించారు.

బడి ఈడు పిల్లల నమోదు సర్వే పూర్తి చేయండి

నంద్యాల: జిల్లాల్లో గుర్తించి పెండింగ్‌లో ఉన్న బడి ఈడు పిల్లల నమోదు సర్వే (గ్రాస్ ఎన్‌రోల్మెంట్ సర్వే) వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన ఏపీ సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో గ్రాస్ ఎన్‌రోల్మెంట్ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నంద్యాల నుంచి జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో పాటు జిల్లా అధికారులు కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. అనంతరం జేసీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గ్రాస్ ఎన్‌రోల్మెంట్ సర్వే పూర్తి చేయడంతో పాటు నాడు –నేడు కింద చేపట్టిన పనులు కూడా త్వరితగతన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జగనన్న లేఅవుట్లలో మంజూరు చేసిన 98 ఆర్బీల నిర్మాణాల పనుల్లో భాగంగా చివరి దశకు వచ్చిన పనులు ఈనెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.



బ్యాంక్ అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

విత్తన కొరత రానివ్వొద్దు




రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఉయ్యాలవాడ : మండలంలో రబీ సీజన్‌లో విత్తనాల కొరత లేకుండా రైతులకు అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ సూచించారు. శనివారం స్థానిక ఆర్‌బీకేకు మంజూరైన సబ్సిడీ విత్తనాలను రైతు సలహా మండలి చైర్మన్ పోచా రాధాక్రిష్ణారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఏఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు సాగు చేసే పప్పు శనగ విత్తనాలు జేజీ-11 రకం 1800 క్వింటాళ్లు మండలానికి మంజూరయ్యాయన్నారు. పూర్తి ధర క్వింటా రూ. 8,100లు కాగా ప్రభుత్వం సబ్సిడీ 40 శాతం పోగా రైతు రూ. 4860లు చెల్లించవలసి వుందన్నారు. ఇప్పటి వరకు 11 ఆర్‌బీకేల పరిధిలో విత్తనాల కోసం 765 మంది రైతులు రిజిస్టేషన్ చేసుకోగా 1135.8 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈఓ రాణేమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు సరళ, సిబ్బంది పాల్గొన్నారు.

శిశువుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

నంద్యాలటౌన్: రోజుల వయస్సున్న శిశుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వైద్యారోగ్యాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్పుడే పుట్టిన, రోజుల వయస్సున్న శిశువుల ఆర్యోగ పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఆశ కార్యకర్త శిశువును వారానికి ఒకసారి పరీక్షించి ఆరోగ్య వివరాలు నమోదు చేసేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు. వారికి అందజేసిన హెచ్‌బీఎన్‌సీ కిట్లతో శిశులకు పరీక్షలు నిర్వహించి, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే మెరుగైన వైద్యం కోసం వైద్యులను సంప్రదిస్తారన్నారు. అలాగే బరువు తక్కువ ఉన్న వారి పట్ల మరింత శ్రద్ధతో వైద్య సదుపాయాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఓ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ జగదీశ్ చంద్రారెడ్డి, ఎన్‌సీడీ మోడల్ ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్, డిస్ట్రిక్ కమ్యూనిటీ మొబిలైజర్ వీరన్న పాల్గొన్నారు.

నంద్యాలలో 'మన ఊరి సిన్మా' సందడి



సమావేశంలో నటీనటులు, చిత్ర బృందం

నంద్యాల(సెంట్రల్): రాయలసీమ సంస్కృతి, భాష, యాసను కాపాడుకుందామని రామకృష్ణా విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రామకృష్ణ పీజీ కాలేజీతో పాటు ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో 'మన ఊరి సిన్మా' చిత్రం ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు.ఎస్‌వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ చైర్మన్ శనివారపు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. చిత్ర సీమలో కోస్తా, తెలంగాణ ఆధిపత్యం కొనసాగుతున్న సమయంలో రాయలసీమ యువత సైతం తమ సత్తా చూపించటానికి మన ఊరి సిన్మా ద్వారా ముందుకు రావడం గర్వ కారణమన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు రామినేని రాజునాయుడు, రియాజ్, శివకృష్ణ, రవీంద్ర నాయక్, ఓబులేసు, సీహెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సీమ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని, మన ప్రాంత వాసులు తీసిన ఈ సినిమాను ఆదరిద్దామని పిలుపునిచ్చారు. హీరో పులివెందుల మహేష్, హీరోయిన్ ప్రియాపాల్ మాట్లాడుతూ...చిత్రసీమలోకి మొదటిసారిగా అడుగుపెడుతున్నామని, ఎన్నో వ్యయప్రయాసలకోర్చి చిత్రాన్ని పూర్తి చేశామన్నారు. ప్రమోషన్ కార్యక్రమానికి సహకరించిన స్థానిక అభిమాని సీహెచ్. వెంకటేశ్వర్లుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అక్టోబర్ 12న రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల ఉంటుందని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.